ప్రజాశక్తి

బుధవారం 12 మార్చి 2025 5 శ్రీ సత్యసాయి

చాగల్లు రిజర్వాయర్

దగాపడ్డ వలస కార్మికులు

- వేతనాలు ఇవ్వకుండా గెంటేసిన యాజమాన్యం
- పనికి కుదిరించిన గుత్తేదారుడు పరార్
- అమలుకు నోచుకోని వలస కార్మిక చట్టం
- మామూళ్ల మత్తులో కార్మిక శాఖ

వీధిన పడ్డ వలస కార్మికులు

ఉన్నచోట ఉపాధి లేక పొట్ట కూటి కోసం కడుపు చేత పట్టుకుని వేల కిలోమీటర్లు వచ్చిన వలస కార్మికుల బాధలు,కష్టాలు అటు యాజమాన్యాలకు గాని ఇటు కార్మిక శాఖ అధికారులకు గాని ఏ మాత్రం పట్టడం లేదు. దీంతో రెక్కడితే గాని డొక్కాడని కార్మికుల జీవితాలు కన్నీళ్ల పాలవు తున్నాయి. వలస కార్మిక చట్టాన్ని (మైగ్రేషన్ యాక్టు) మామూళ్ల కోసం యాజమాన్యలకు కార్మిక శాఖ తాకట్టు పెట్టింది. దీంతో హిందూపురం రూరల్ మండలం తూముకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలలో వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న వలస కార్మికుల దుస్థితి దుర్భరంగా ఉంది.

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీ సత్యసాయి జిల్లాలోని హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళాపురం పారిశ్రామికవాడలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా హిందూపురం ప్రాంతంలో సండ్లపల్లి, తూముకుంట, గోళపురం, కొట్నూరు పారిశ్రామిక వాడలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో సుమారు 150 కి పైగా వివిధ పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా ఫార్మా, స్టీల్ పరిశ్రమల్లో ఎక్కువ శాతం ఒరిస్సా, కోల్‌కత్తా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది వలస కార్మికులు ఈ పరిశ్రమల్లో పని చేస్తున్నారు. కార్మిక చట్టం ప్రకారం కార్మిక శాఖ అధికారులు వలస కార్మిక చట్టాన్ని అనుసరించి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వివరాలన్నింటినీ సేకరించాల్సి ఉంది. అయితే ఈ ప్రాంతంలో వలస కార్మిక చట్టం అమలు జరగడం లేదన్నది అక్షర సత్యం. వలస కార్మికులు ఎంతమంది ఏ పరిశ్రమలో పని చేస్తున్నారు, వాళ్ళు ఎక్కడ నివాసముంటున్నారు, వారికి వేతనం ఎంత ఇస్తున్నారన్న వివరాలు సైతం కార్మిక శాఖ వద్ద లేకపోవడం గమనార్హం. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులను సరఫరా చేసే గుత్తేదారులను మధ్య వర్తులుగా పెట్టుకుని కార్మికులను నియమించుకుంటున్నాయి. వారిని నియమించుకునే సమయంలో అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు మంచి వేతనం ఇస్తామని నమ్మించి, ఇక్కడికి తీసుకోచ్చిన అనంతరం వారికి కనీస సౌకర్యాలను కల్పించక పోగా కష్ట పడి చేసిన పనికి వేతనం సైతం ఇవ్వకుండా నెలల తరబడి పనులు చేయించుకుని పరిశ్రమల్లో నుంచి కార్మికులను నిర్లాక్షణ్యంగా గెంటేస్తున్నారు. పనికి కుదిరించిన గుత్తేదారుడు అప్పటికే యాజమాన్యంతో అతనికి రావాల్సిన కమీషన్ తీసుకుని ఉడియించి ఉంటాడు. ఉపాధి కోల్పోయి...నివాసం లేక...చేసిన పనికి వేతనం అందక కార్మికులు రోడ్డున పడుతున్నారు. వలస కార్మిక చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన కార్మిక శాఖ అధికారులు పరిశ్రమ యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు చట్టాన్ని తాకట్టు పెడుతున్నారు. జిల్లాలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడ ఉన్న హిందూపురంలో జిల్లా కార్మిక శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాల్సి ఉన్నప్పటికి జిల్లా అధికారి జిల్లా కేంద్రానికే పరిమితం అయ్యారు. జిల్లా కార్మిక శాఖ అధికారి ఎప్పటికప్పుడు పరిశ్రమలపై తనిఖీలు నిర్వహించి, వలస కార్మిక చట్టాన్ని అమలు చేసి, వలస కార్మికుల వివరాలను సేకరించి, వారికి కార్మిక చట్టం ప్రకారం అందాల్సిన సౌకర్యాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉంది.అయితే కార్మిక శాఖ అధికారులు ఎవరు రాక పోవడంతో పరిశ్రమల యాజమాన్యలు వలస కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయి. వీరు పడుతున్న భాదలను ఎవరికి చెప్పాలో తెలియక, బయటకు చెబితే యాజమాన్యలు ఉద్యోగంలో నుంచి తీసి వేస్తారన్న భయంతో కనీస సౌకర్యాలు లేక పోయినా అక్కడే జీవనం చేస్తున్నారు.

రోడ్డున పడ్డ కార్మికులు

తూమకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలో ఉన్న ఓ స్టీలు పరిశ్రమకుబీహార్, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుండి కార్మికులను భువనేశ్వర్ కు చెందిన గుత్తేదారుడు తీసుకువచ్చి పరిశ్రమలో వదిలి వెళ్లాడు. రెండు నెలల నుంచి గుత్తేదారుడు ఇక్కడ లేడు. దీంతో పనులు చేయించుకున్న పరిశ్రమ యాజమాన్యం వీరికి వేతనాలు ఇవ్వలేదు. వేతనాలు ఇవ్వాలని కార్మికులు గట్టిగా అడగడంతో పనిలో నుంచి తీసివేయడంతో పాటు చేసిన పనికి వేతనం సైతం ఇవ్వకుండా వారి నివాసం ఉంటున్న గదులను సైతం ఖాళీ చేయించారు. దీంతోఉపాధి లేక ఉండడానికి నివాసం లేక 38 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. అయితే పరిశ్రమ యాజమాన్యం తాము గుత్తేదారుడికే చెల్లిస్తామని అంటున్నారు. తీసుకోచ్చిన గుత్తేదారుడు అందుబాటులో లేక పోవడంతో డబ్బులు లేక వలస కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కార్మిక అధికారికి వినతిని ఇస్తున్న వలస కార్మికులు (ఫైల్‌ఫొటో)

పస్తులుంటున్నాం

మూడు నెలల పాటు ఓస్వెల్ స్మెల్టర్స్ స్టీలు పరిశ్రమలో పని చేసినప్పటికి వేతనం ఇవ్వలేదు. ఇక్కడి వచ్చే సమయంలో తీసుకొచ్చిన డబ్బులతో నిత్యావసర సరుకులు కొనుగోలు చేశాం. వేతనం రాక పోవడంతో షాపు వారు అప్పు ఇవ్వలేదు. అద్దెకు తీసుకున్న గదులకు అద్దె చెల్లించక పోవడంతో వారు ఖాళీ చేయించారు. దీంతో వసతి లేక చేసిన పనులకు వేతనం రాక పస్తులు ఉంటున్నాం.

మహమ్మద్ ఇక్బాల్,
వలసకార్మికుడు బీహార్

ప్రత్యేక అధికారిని నియమించాలి

తూమకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలో ఉన్న పరిశ్రమ నిర్వాహకులు వలస కార్మికుల శ్రమను అడ్డంగా దోచుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన కార్మిక శాఖ అధికారులు ఎవరు ఇక్కడికి రావడం లేదు. జాయింట్ కమిషనర్ స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి, కార్మిక చట్టాలను పాటించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

రవికుమార్,
టిలా అధ్యక్షులు తూమకుంట

వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి

తూముకుంట, గోళపురం పారిశ్రామికవాడలో కార్మిక శాఖ వెంటనే వలస కార్మిక చట్టాన్ని అమలు చేసి, కార్మికుల వివరాలను వెంటనే సేకరించాలి. వలస కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో వలస కార్మిక సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

ఇఎస్ వెంకటేష్
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

'చాగల్లు'పైనా పంప్డ్ స్టోరేజీ

0.800 టిఎంసిల కేటాయింపు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

చాగల్లు రిజర్వాయరుపైనా పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు నుంచి 0.800 టిఎంసిల నీరు ఆ ప్రాజెక్టుకు కేటాయించింది. ఇప్పటికే జిల్లాలో చిత్రావతి ప్రాజెక్టుపైనా ఒక పంప్డు స్టోరేజీ ప్రాజెక్టు పనులు నడుస్తున్నాయి. ఇక చాగళ్లుపైనా ఈ ప్రాజెక్టు రావడంతో ఆయకట్టు రైతుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అనంతపురం జిల్లా శింగనమల, పెద్దపప్పూరు మండలాల మధ్య చాగళ్లు రిజర్వాయరు ఉంది. 1.50 టిఎంసిల నిలువ సామర్థ్యమున్న ఈప్రాజెక్టుకు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ నుంచి నీటిని ఇవ్వాల్సి ఉంటుంది. అయితే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నీరు పూర్తి స్థాయిలో రానందు వలన వర్షపు నీరే ఆధారమవుతోంది. ఈ ప్రాజెక్టు కింద 45 వేల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాలన్నది లక్ష్యం. కాగా ఇప్పుడు పంప్డు స్టోరేజీకి 0.800 టిఎంసిలు కేటాయిస్తే దాదాపు సగం నీరు ఆ ప్రాజెక్టే ఉండనున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఆయకట్టుకు నీరిస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఉత్వర్వుల్లో తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది కలుగకుండా పంప్డు స్టోరేజీకి నీటి కేటాయింపులు జరపాలని పేర్కొన్నారు.

కమలపాడు వద్ద ప్రాజెక్టు

తాడిపత్రి, యాడికి మధ్యన కమలపాడు గ్రామం వద్ద పంప్డు స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటుకు అనుమతులిచ్చి ఉన్నారు. అందుకు 359 హెక్టార్ల స్థలం అవసరమవుతుంది. 950 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. పగటి సమయాల్లో సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగగా, రాత్రి సమయాల్లో హైడ్రో పద్దతుల్లో విద్యుత్ ఉత్పాదన జరుగనుంది. ఈ విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యతను ఎపి జెన్‌కో, నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ జనరేషన్ సంస్థకు ఇచ్చినట్టు సమాచారం. రూ.4676 కోట్ల విలువతో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు రూపకల్పన జరుగుతోంది.

ఆయకట్టు పరిస్థితితేమిటో ?

చాగళ్లు రిజర్వాయరుపైన నిర్మించబోతున్న పంప్డు స్టోరేజీ రిజర్వాయరుకు సగం నీటి కేటాయింపులు జరిపారు. తద్వారా ఆయకట్టుకు నీరు రాబోయే రోజుల్లో ఏ రకంగా ఉండనుందన్నది ప్రశ్నారర్థకంగా ఉంది. ఇప్పటికే ప్రాజెక్టులో నీరున్నా ఆయకట్టుకు నీరివ్వలేని పరిస్థితులున్నాయి. ఇప్పుడు ఇతర అవసరాలకు వాడితే ఇక్కడి కేటాయించిన నీటి పరిస్థితి ఏమిటన్నది చూడాల్సి ఉంది.

తాళం వేసిన తలుపులలోని స్టార్ ఫైనాన్స్ కార్యాలయం

తలుపులలో 'స్టార్ ఫైనాన్స్' దగా

రుణం ఇస్తామంటూ ప్రచారం
ప్రాసెసింగ్ ఫీజు అంటూ డబ్బులు వసూలు చేసుకుని ఉడాయింపు
పోలీసులను ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి - తలుపుల

తలుపుల మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ స్టార్ ఫైనాన్స్ ప్రజలను దగా చేసింది. మండల ప్రజలకు బిజినెస్, పర్సనల్, హౌసింగ్ లోన్లు ఇస్తామంటూ ప్రచారం నిర్వహించింది. స్థానిక శ్రీకష్ణదేవరాయలు విగ్రహం ఎదురుగా వెళ్లే దారిలో రెండవ అంతస్తులో అద్దెకు ఓ గది తీసుకుని ఆ గదిలో కంప్యూటర్లో నెలకొల్పారు. స్థానికంగా ఉన్న యువతను కొంతమందిని నియమించుకుని పల్లెల్లో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో స్టార్ ఫైనాన్స్ కార్యాలయం ఉందని తాము రుణాలు ఇస్తామని పాంప్లెట్లు వేయించి గ్రామాల్లో ప్రచారం చేశారు. దీంతో ఇంకేముంది ప్రజలు ఎగబడ్డారు. తమకు కావాల్సింది ప్రామాణికంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు మాత్రమేనని ఎలాంటి షూరిటీ లేకున్నా లోన్ ఇస్తాం అని కొంతమందిని అమాయకులకు ఎరవేశారు. రూ. 10 వేలు నుంచి రూ. 10 లక్షల వరకు రుణం అందిస్తామనడంతో ప్రజలు ఎగబడ్డారు. లోన్ కావాలంటే కొంత ప్రాసెస్ ఫీజు ఉంటుందని. ఆ ప్రాసెస్ ఫీజును కట్టించుకున్నారు. ముందుగా లోన్ శాంక్షన్ కావాలంటే లక్ష రూపాయలకు రెండు వేలు, రూ. 10 లక్షలకు 19 వేల రూపాయలు ఆఫీస్ కి చెల్లించాలని ఎవరు ముందు ఇస్తే వారికి త్వరగా రుణం మంజూరు చేస్తామని చెప్పారు. ఇలా దాదాపు రూ. 5లక్షల నుండి 6 లక్షల రూపాయల దాకా వసూలు చేశారు. వారికి ఈ వారంలో లోన్ ఇస్తాం రేపు వారంలో ఇస్తాం అంటూ నెలన్నర కాలం కాలయాపన చేశారు. దీంతో ప్రజలు విసిగి పోయారు. రుణం ఇవ్వకపోయినా పర్వాలేదు తాము కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని సిబ్బందిని నిలదీశారు. దీంతో ఫైనాన్స్ సంస్థ నిర్వాహులు తమ ఫోన్లను స్విచ్ఛాఫ్ చేసుకుని కార్యాలయానికి తాళం వేసి ఉడాయించారు. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. తమకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా బాధితుడు జి నారాయణరెడ్డి మాట్లాడుతూ తనకు రూ. 10 లక్షల వరకు రుణం ఇస్తామని చెప్పారన్నారు. దీంతో బయట 5 రూపాయల వడ్డీకి డబ్బులు తీసుకుని వీరికి కట్టానన్నారు. తీరా చూస్తే కన్పించకుండా పోయారని వాపోయారు. మరో బాధితురాలు సుబ్బమ్మ మాట్లాడుతూ తాను మూడువేల రూపాయలు ఇచ్చానన్నారు. డబ్బులు తీసుకుని నెలన్నర అయిందని ఇప్పటిదాకా తమకు రుణం ఇవ్వలేదని అన్నారు. తాము ఇచ్చిన డబ్బులైనా తిరిగి ఇవ్వాలని అన్నారు. అదే విధంగా మరికొంతమంది బాధితులు బాబు, వెంకటపతి, ఆలీ, నారాయణ, చంద్రకళ తదితరులు తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. ఈ మేరకు బాధితులు తమకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారించి న్యాయం చేస్తామని ఎస్ఐ నరసింహులు వారికి హామీ ఇచ్చారు.

సాధారణంగా ఓ ప్రైవేట్ సంస్థ వారు రుణ సదుపాయం కల్పించాలంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి తీసుకోవాలి. అయితే తలుపులలో ఏర్పాటు చేసిన స్టార్ ఫైనాన్స్‌కు ఎలాంటి అనుమతి లేదని తెలుస్తోంది. ఈ ఫైనాన్స్ సంస్థకు కదిరి, నల్లమాడ తదితర ప్రాంతాల్లో బ్రాంచీలు ఉన్నాయని తెలుస్తోంది. అక్కడ కూడా బోర్డు తిప్పేసినట్లు సమాచారం.

మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు కుట్టుమిషన్ అందిస్తామని జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం కార్యనిర్వహణ సంచాలకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్న బిసి, ఈబిసి, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు కులాల మహిళలు ఈ నెల 22వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు సంబంధిత సచివాలయం, ఎంపిడిఒ, మున్సిపల్ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.

పర్యాటకాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరి టౌన్

హామీ మేరకు కదిరిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఖాద్రీశుని బ్రహ్మోత్స వాల్లో శ్రీవారి కళ్యాణోత్సవానికి ప్రభుత్వం తరపున మంత్రి నారా లోకేస్ పట్టు వస్త్రాలు సమర్పించార న్నారు. శ్రీవారి కల్యాణోత్సవం, మంత్రి పర్యటనను ఎలాంటి అవరోధాలు లేకుండా విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి చేపట్టి నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. వీటన్నిటి అమలు ప్రక్రియలో భాగంగా గతంలో కేంద్ర మంత్రిని కలిసి పర్యాటక అభివృద్ధికి సంబంధించిన విధి విధానాలపై నివేదికలు అందజేశామన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఈ ప్రాంతంలో టెంపుల్ సర్క్యూటివ్ పారిశ్రామిక అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి తెలిపారన్నారు. బ్రహ్మోత్సవాల్లో మిగిలిన 13 రోజులు సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారున. ఆయనతో పాటు టిడిపి మండల కన్వీనర్ చెన్నకేశవులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు

బకాయి వేతనాలు చెల్లించాలి

ధర్నాలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పని చేస్తున్న కార్మికులకు బకాయి పడ్డ 10 నెలల వేతనాలు, 35 నెలల పిఎఫ్ తక్షణమే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ కార్మికులకు నెలవారి వేతనం ఇవ్వడంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదన్నారు. వేతనాల కోసం మూడు నెలలకు ఒక సారి రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితిని పాలకులు కల్పిస్తున్నారని విమర్శించారు. సమ్మె సందర్భంగా హామీలు ఇవ్వడం, కొంత మేరకు వేతనాలు చెల్లించడం తిరిగి బకాయిలు పెట్టడం సర్వసాధారణమైందన్నారు. శాశ్వత ప్రాతిపదికన అందించే సేవలకు బడ్జెట్‌లో నిఖర నిధులు కేటాయించి తాగునీటి పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయిస్తూ ఇలా కార్మికులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. లీటర్ బేస్ వేతనాలు చెల్లించే విధానం కార్మికులను నష్టం కలిగిస్తోందని, ఈ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో తాగునీటి సరఫరా పథకాలకు నిధులు పెంపుదల చేసి ఖర్చు చేయాలన్నారు. 600 మంది కార్మికులకు స్కిల్ వేతనాలు రూ.26 వేలు చెల్లించాలన్నారు. మోటార్ల మరమ్మతులు గురి కాకుండా నాణ్యమైనవి అమర్చాలని, 24 గంటలు విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. కార్మికుల వేతనాల్లో కోత విధించిన రూ.2500 కార్మికులకు తిరిగి చెల్లించాలన్నారు. కార్మికులకు బకాయి వేతనాలు, పిఎఫ్ తక్షణమే చెల్లించాలని కోరారు. లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్‌ఒ మలోలాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల యూనియన్ నాయకులు రాము, హొన్నూరుస్వామి, ప్రభాకర్, సోము, చిక్కన్న, హనుమంతరాయ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్వీపర్లకు వేతనాలు అందించాలి : సిఐటియు

ప్రజాశక్తి-హిందూపురం

కమిషనర్ కు వినతిని ఇస్తున్న సిఐటియు నాయకులు, స్వీపర్లు

హిందూపురం మున్సిపల్ పరిధిలో ఉన్న పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు బకాయి ఉన్న వేతనాలను అందించాలని సిఐటియు నాయకులు కోరారు. మంగళవారం పాఠశాలల్లో పని చేసే స్వీపర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ విఆర్ రాము, స్కూల్ స్వీపర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సరోజమ్మ మాట్లాడుతూ, 20 మంది స్వీపర్లు మొదటగా నెలకు రూ.40 వేతనం నుంచి 20 ఏళ్లుగా పనిచేస్తున్నామన్నారు. ఇన్ని సంవత్సరాలు పనిచేస్తే ఇప్పటికి స్వీపర్స్ వారి వేతనం రూ.4 వేలు చెల్లించడం జరుగుతోందన్నారు. ఈ వేతనం కూడా సక్రమంగా ఇవ్వటం లేదన్నారు. తాము పార్ట్ టైం స్వీపర్సుగా ఉన్నప్పటికీ ఫుల్ టైమర్స్‌గా పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుసేన్ బీ, వన్నూరమ్మ, గంగ రత్న, సమీరా, ఆసియా, జబీన్ తాజ్, ఫరీదా, అరుణమ్మ, హసీనా, అంజనమ్మ, కమల్ తాజ్, మునిరత్న, సమీరా తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లిలో నయా మోసం..!

సాయం కోసం పిలిచి సెల్‌ఫోన్ చోరీ..

బ్యాంకు ఖాతా నుంచి రూ. 1.82 లక్షలు డ్రా

ప్రజాశక్తి బత్తలపల్లి

ద్విచక్ర వాహంపై నుంచి పడిపోతున్నట్లు నటించి సాయం చేయమని వ్యక్తిని పిలిచి అతడి జేబులోని సెల్‌ఫోన్ తస్కరించిన దుండగులు, అతది బ్యాంకు ఖాతా నుంచి రూ. 1,82,000 డ్రా చేసుకున్నట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఎస్ఐ సోమశేఖర్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాలు.. బత్తలపల్లి గ్రామానికి చెందిన ముల్లగూరు అయ్యప్ప ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం బత్తలపల్లిలోని రాజారెడ్డి ఎలక్ట్రికల్ షాపు వద్ద ఉన్నాడు. అదే సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై ధర్మవరం వైపు నుంచి రాంగ్ రూట్‌లో వచ్చి బండి స్కిడ్ అవుతున్నట్లు నటించి సాయం కోసం పిలిచాడు. దీంతో అయ్యప్ప అతని దగ్గరకు వెళ్లి బండిని పైకి లేపే ప్రయత్నంలో అక్కడికి మరో మోటార్ సైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు వచ్చి మాటల్లో ఉంచి అతని చొక్కా జేబులో ఉన్న సెల్‌ఫోన్ దొంగలించుకుని వెళ్లారు. ఆ తర్వాత అయ్యప్ప మొబైల్ నుంచి అతడి బ్యాంకు ఖాతా నుంచి రూ. 1,82,000 కాజేశారు. దీంతో అయ్యప్ప మంగళవారం స్టేషన్‌కు వచ్చి మొబైల్ ఫోన్ విలువ రూ. 20 వేలు అని, బ్యాంకు ఖాతాలో రూ. 1.82 లక్షలు కాజేశారని, విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరాడు. అయ్యప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇలాంటి చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు సెల్‌ఫోన్ పోయిన వెంటనే తమ అకౌంట్లో డబ్బులు డ్రా చేసుకోవడం కానీ, అకౌంట్ బ్లాక్ చేయించడం కానీ తప్పనిసరిగా చేయాలని ఎస్ఐ సూచించారు.

ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

ప్రజాశక్తి-కొత్తచెరువు



సూపరింటెండెంట్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జిల్లా వ్యాప్తంగా ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న కోఆర్డినేటర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఇఒ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉద్యక్షుడు గణేష్ మాట్లాడుతూ పరీక్షలు నిర్వహించే కన్వీనర్ల దృష్టికి ఈ విషయాలు తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. హిందూపురంలో పరీక్ష కేంద్రాల్లో మాస్‌కాపీయింగ్‌ను నియంత్రించాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, ముత్యాలు, విద్యార్థులు ఉన్నారు.

వైసిపి 'యువత పోరు' తుగ్లక్ చర్య

మడకశిర : విధ్వంసకర విధానాలతో విద్యార్థులు, యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన గత వైసిపి ప్రభుత్వం నేడు 'యువత పోరు' పేరిట ధర్నా చేపట్టడం విడ్డూరంగా ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి విమర్శించారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు రూ. 4,271 కోట్లు బకాయిలు పెట్టిన మీరే ఇప్పుడు ధర్నా చేయడం తుగ్లక్ చర్య కాదా అని ప్రశ్నించారు. మీ అసమర్థత వల్ల కోర్సు పూర్తయిన వేలాది మంది విద్యార్థులు ఫీజు బకాయిల వల్ల కాలేజీల నుంచి సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

బిసిల ఇళ్ల నిర్మాణానికి అదనంగా రూ. 50వేలు

మడకశిర : బిసిలకు ఇళ్ల నిర్మాణానికి అదనంగా రూ. 50 వేలు చెల్లిస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రకటించడంపై బిసి సాధికారిక కుంచితి వక్కలిగ రాష్ట్ర కన్వీనర్ వి.ఎం. పాండురంగప్ప హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి పార్థసారధి ఎస్సీ, ఎస్టీలు, బిసిలకు అదనంగా నిధులు మంజూరు చేయడంతో పేదలు లబ్ధి పొందుతారన్నారు.

'ఫసల్ బీమా'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-నంబులపూలకుంట

వ్యవసాయ అధికారులు మంగళవారం మండలంలోని పుల్లగూర వాండ్లపల్లి, వంకమద్ది గ్రామాల్లో కంది పంట కోత ప్రయోగాలు చేపట్టారు. జిల్లా సిపిఒ కార్యాలయ ఉప గణాంక అధికారి శ్రీనివాసులునాయక్ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటల్లో పంటకోత ప్రయోగాలు చేయించుకోవాలన్నారు. సాధారణ దిగుబడితో పోలిస్తే ఈ ఏడాది 50 శాతం తగ్గిందని నిర్ధారించినట్లు తెలిపారు. ఆయన వెంట ఏవో లోకేశ్వర్‌రెడ్డి, సహాయ గణాంక అధికారి గంగాధర్, ఎఇఒ శిరీష, ఇన్సూరెన్స్ అధికారులు, ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు ఉన్నారు.

మంత్రి దృష్టికి విద్యారంగ సమస్యలు

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

విద్యారంగం, నిరుద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ అఖిల భారత యువజన సమైక్య విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి సకల రాజా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. పట్టణంలో మంగళవారం రాజా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీవో–117 రద్దు, మూతబడిన 4,500 ప్రాథమిక పాఠశాలల పున:ప్రారంభం, ధర్మవరంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు, జీవో–77 రద్దు, పీజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్, కామన్ పీజీ సెట్ రద్దు, జీవో 107, 108 రద్దు, యూనివర్సిటీల్లో ప్రొఫెసర్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ, నిరుద్యోగ భృతి రూ. 3వేలు, మెగా డీఎస్సీ, ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు, తదితర అంశాలను వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రి చొరవపై హర్షం

ప్రజాశక్తి-కొత్తచెరువు

విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ సమావేశాల్లో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా నని చెప్పడం శుభపరిణామమని ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షు డు కటిక జయరామ్ పేర్కొన్నారు. అలాగే సమర్థవంతమైన రాష్ట్ర స్థాయి అధికారిని నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామ, మండల, నియోజకవర్గ, సెంట్రల్ లైబ్రరీలకు అవసరమైన పుస్తకాలు, తదితర వాటి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారని తెలిపారు. 010 పద్దు కింద ఉద్యోగుల జీతాలు చెల్లించాలని, 010 సమస్య పరిష్కారానికి మంత్రి చొరవ తీసుకుంటారని ఆశాభావం వ్యక్తంచేశారు.

భూ నిర్వాసితులకు పరిహారం కోసం వినతి

ప్రజాశక్తి-ముదిగుబ్బ

రోడ్డు విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన వారిని తగిన పరిహారం ఇప్పించాలని కోరుతూ మంత్రి నారా లోకేష్‌కు పుట్టపర్తి విమానాశ్రయంలో బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు వినతి పత్రం ఇచ్చారు. ముదిగుబ్బ–పుట్టపర్తి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూమి కోల్పోయిన వారికి గత ప్రభుత్వం అతి తక్కువ పరిహారం ఇచ్చి రోడ్డు పాలు చేశారని వివరించారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రైతులను ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

భూసార పరీక్ష, ఎరువుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-మడకశిర

భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని వ్యవసాయ అధికారి(ఏవో) తిమ్మప్ప రైతులకు సూచించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకంపై మంగళవారం మండలంలోని ఆర్.అనంతపురం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడడం వల్ల పెట్టుబడి తగ్గడంతో పాటు నేల ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఎరువులు ఎలా ఉపయోగించాలో వివరించారు. భూసార పరీక్ష కోసం వ్యవసాయ, ఉద్యాన పంటల్లో మట్టి నమూనా తీసే పద్ధతిని తెలిపారు. అనంతరం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది పవన్, శిల్ప, రవి, రైతులు పాల్గొన్నారు.

భూసార చార్ట్‌ను రైతులకు అందజేస్తున్న ఏవో తిమ్మప్ప

నేడు వైసిపి 'యువత పోరు'

జయప్రదం చేయండి
జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

పుట్టపర్తి పట్టణంలో బుధవారం వైసిపి ఆధ్వర్యంలో చేపడుతున్న 'యువత పోరు'ను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పట్టణం లోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె 'యువత పోరు' పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ విద్యార్థులు, నిరుద్యోగులకు అండగా వైసిపి అధినేత జగన్ పిలుపుమేరకు పుట్టపర్తిలో ఉదయం 10 గంటలకు చేపట్టనున్న 'యువత పోరు'లో జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు, యువకులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ నరసింహ, నాయకులు గంపల రమణారెడ్డి, నారాయణరెడ్డి, నాగలూరు బాబు, సూర్యప్రకాష్‌రెడ్డి, కంబాలప్ప, నరేంద్రరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తిలో బుధవారం వైసిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న యువత పోరు ర్యాలీని విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించి అక్కడ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనపై నిరసన తెలుపుతామన్నారు. నిరుద్యోగ భృతి, ఫీజురీయింబర్స్‌మెంట్, తల్లికి వందనం, తదితర హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ధర్మవరం రూరల్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వైసిపి ఆధ్వర్యంలో బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న 'యువపోరు' ధర్నాను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పట్టణ వైఎస్ఆర్ఎస్‌యు నాయకులు పురుషోత్తం, అమర్‌నాథరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో కోరారు. నిరుద్యోగ భృతి, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరణ, తదితర అంశాలపై విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పక్షాన వైసిపి నిరసనకు పిలుపునిచ్చిందని అందులో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు, యువత పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

పెనుకొండలో వైసిపి యువత పోరు పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉషశ్రీచరణ్, నాయకులు

పుట్టపర్తి రూరల్ : వైసిపి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న 'ఫీజుపోరు' ధర్నాలో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వైసిపి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలమర్ల సంజీవరెడ్డి కోరారు. యువగళం పాద యాత్రలో మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు విద్యార్థుల ఫీజులు బకా యిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

హిందూపురం : ఎన్నికల హామీలను అమలు చేయకుండా యువతను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దీపిక విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భతిపై చంద్రబాబు సర్కారు మాట తప్పిందని మండిపడ్డారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై పోరాడేందుకు పెద్ద ఎత్తున యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బుధవారం జరిగే యువత పోరుకు సంబంధించిన పోస్టర్ లను మంగళవారం వైసిపి కార్యలయంలో నాయకులు సమక్షంలో దీపిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం నాయకులు మనోజ్, కదిరీష్, పార్టీ నాయకులు నక్కల పల్లి శ్రీరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాము, కవిత, సాహేర పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు

డిఎంహెచ్‌ఒ ఫైరోజ్ బేగం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లాలో మాతా, శిశు మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఒ డా. ఫైరోజ్‌బేగం ఆదేశించారు. ఫిబ్రవరి–2025 మాతా, శిశు మరణాలకు సంబంధించి మంగళవారం జిల్లా కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరిలో రెడ్డిపల్లి, సోమందేపల్లి, శివానగర్, చిలమత్తూరు, కొక్కంటి, దర్శినమల, పెద్దమంతూరు పిహెచ్‌సి ల్లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 7 శిశు మరణాలు నమోదైనట్లు తెలిపారు. ఆయా పిహెచ్‌సిల వైద్యాధికారులు, సిబ్బందితో డిఎంహెచ్‌ఒ ప్రతి కేసుపై రివ్యూ చేసి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం జరిగిన వాటిని నిశితంగా పరిశీలించి, లోపాలను సరి చేసుకుని ఇకపై ప్రతి తల్లి, బిడ్డను కాపాడాల న్నారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్‌లో భాగంగా ప్రతి నెలా 9వ తేదీ గర్భిణులతో గ్రూపు సమావేశం ఏర్పాటు చేసి ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించాలన్నారు. ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదు.. ఏబిడ్డ జన్మిస్తూ మరణించకూడదని ఆదేశించారు. సమావేశంలో డా. తిప్పేంద్ర నాయక్, డా. శ్రీనివాసరెడ్డి, డా. మంజువాణి, డా. సెల్వియాసాల్మన్, డా. బి.నాగేంద్రనాయక్, డా. సునీల్, డా, శ్రీలత, డా. జోయెల్ వెస్లీ, డా. వీరమ్మ, అబ్దుల్ హుస్సేన్, పిహెచ్‌సిల వైద్యాధికా రులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ డా. ఫైరోజ్‌బేగం

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కాలుష్య నియంత్రణ శాఖ ఈఈ మునిప్రసాద్

ప్రజాశక్తి-హిందూపురం

కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను ఎవరు అతిక్రమించిన వారికి తొలుత షోకాజ్ నోటీసు జారీ చేసి, వారు సరైన సమాధానం ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కాలుష్య నియంత్రణ శాఖ ఈఈ ముని ప్రసాద్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హిందూపురం పట్టణంతో పాటు రూరల్ మండలం, పరిగి మండల పరిధిలో ఉన్న పరిశ్రమలు, హిందూపురం రూరల్ మండలం మణేసముద్రం వద్ద హిందూపురం పురపాలక సంఘం వారు నిర్వహిస్తున్న డంప్ యర్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పురపాలక సంఘం వారు నిర్వహిస్తున్న డంప్ యార్డులో తడి పొడి చెత్త వేరు చేయకుండా కాల్చుతున్నారని గ్రహించామన్నారు. ఇది చట్ట విరుద్ధమని మున్సిపల్ కమిషనర్‌కు షోకాజ్ నోటీసు ఇస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ సమీపంలో ఉన్న ఏ వన్ స్టీల్ పరిశ్రమలో నిబంధనల మేరకు గ్రీనరీ లేదని దీనిపై కూడా పరిశ్రమ నిర్వాహకులకు నోటీసు ఇచ్చామని చెప్పారు. పరిగి మండలం పరిధిలోని టెక్సపోర్ట్ ఓవర్సీస్ గార్మెంట్స్ పరిశ్రమ కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు అతిక్రమించి నిర్వహిస్తున్నారన్నారు. వీరితోపాటు ఎడిబుల్స్ పరిశ్రమ నిర్వాహకులు కలపను బాయిలర్ కు వినియోగిస్తున్నారనిఈ రెండు పరిశ్రమలకు నోటీసులు ఇచ్చామని చెప్పారు. అదే విధంగా హిందూపురం రూరల్ మండలంలో ఉన్న పారిశ్రామిక వాడలో కొన్ని పరిశ్రమలను పరిశీలన చేసి నిబంధనలు అతిక్రమించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారికి సంబంధించిన నివేదికలను కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి ఉన్నారు.

స్టీల్ పరిశ్రమను సందర్శించిన కాలుష్య నియంత్రణ శాఖ ఈఈ ముని ప్రసాద్

నాటుసారాపై అవగాహన

ధర్మవరం రూరల్ : నవోదయం 2.0లో భాగంగా మంగళవారం ధర్మవరం ప్రోహి బిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండలంలోని ఓబుళనాయనిపల్లితండా, నేలకోటతండా, మల్లేనిపల్లి గ్రామాల్లో నాటుసారా అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు నాటుసారా తాగడం వల్ల కలిగే దుష్పరిమాణాలను ప్రజలకు వివరించారు. నాటుసారా తయారు చేసినా, క్రయ విక్రయాలు చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవిందనాయక్, సిఐ చంద్రమణి, ఎస్ఐ, సిబ్బంది, స్కూల్ హెచ్ఎం, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, విలేజ్ కానిస్టేబుళ్లు, గ్రామ సర్పంచులు, పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

హిందూపురం : ఇటీవల విశాఖపట్నంలోని ఏపీ థియాలాజికల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో అవార్డు అందుకున్న హిందూపురం పట్టణానికి చెందిన ఎస్.డి.జి.ఎస్ కళాశాల ప్రిన్సిపల్, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్‌ను వైసిపి కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. విద్యార్థుల అభివద్ధి కోసం ఎనలేని కషిచేసిన సందర్భంగా ఆయన సేవా రత్న లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా వేణురెడ్డిచ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులకు సిఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన పరిటాల శ్రీరామ్

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

నియోజకవర్గంలో అనారోగ్య కారణాలతో వివిధ ఆసుపత్రుల్లో వైద్యం పొందిన బాధితులకి మంగళవారం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ వారి కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. బాధితుల వివరాలు.. పట్టణంలోని కొత్తపేటకు చెందిన షేక్ బాబాఫకృద్దీన్‌కు రూ. 42,951, బ్రాహ్మణవీధికి చెందిన మాదినేని వెంకట నాయుడుకు రూ. 36,666, శివానగర్ వీధికి చెందిన సాయిప్రతాప్ నాయుడుకు రూ. 32,500, తిక్కస్వామినగర్‌కి చెందిన ఉక్కిసల సింధుకి రూ. 1,30,785, బత్తలపల్లి గ్రామానికి చెందిన షేక్ షాకీర్‌బీకి రూ. 45వేల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అత్తార్ రహీం బాషా పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పరిగి

భవిష్యత్తులో విద్యపరంగా ఎదగాలంటే పదో తరగతి ఫలితాలతో పాటు మంచి విద్యా ప్రమాణాలే కారణమని అద్విత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ భానుశ్రీ విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఊటకూరు జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం హెచ్ఎం మనోజ్‌ఆరాధ్య అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. భానుశ్రీ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థి పదో తరగతి పరీక్షలను నిర్లక్ష్యం చేయొద్దని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.

క్లస్టర్ సమావేశాలు రద్దు చేయండి

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

రాష్ట్ర విద్యాశాఖ ఈ నెల 12వ తేదీ నుంచి నిర్వహించే క్లస్టర్ సమావేశాలను రద్దు చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వనాథరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రంజాన్ మాసం, పదో తరగతి, ఇంటర్ పరీక్షల విధుల్లో, మరోవైపు ఓపెన్ టెన్త్ పరీక్షల్లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తీరిక లేకుండా ఉంటారన్నారు. ఈ పరిస్థితుల్లో సెలవులు మంజూరు చేయకుండా నిర్బంధంగా క్లస్టర్ సమావేశాలకు హాజరు కావాలని ఆదేశాలు ఇవ్వడం సరైంది కాదన్నారు. తక్షణమే క్లస్టర్ సమావేశాలు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

విలువ ఆధారిత సాంకేతికత నేర్పించడమే జీవాగ్రో ఉద్దేశం

ప్రజాశక్తి-బత్తలపల్లి

మహిళా రైతులకు విలువ ఆధారిత సాంకేతికతను నేర్పించడమే జీవాగ్రో ముఖ్య ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. జీవాగ్రో ప్రాజెక్టులో భాగంగా మంగళవారం మండల సమాఖ్యలో ప్రతినిధులు సామూహిక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిఆర్‌డిఎ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, జీవాగ్రో ప్రాజెక్టు అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ కుళ్లాయప్ప, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ సుధారాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్, డాట్ టిసి నుంచి డాక్టర్ రామసుబ్బయ్య, సిఎస్ఎ ఆదినారాయణ హాజరై మాట్లాడారు. గ్రాంట్ తొరంటన్ ప్రతినిధులు ఏడాదిన్నర నుంచి అనంతపురం రూరల్, ముదిగుబ్బ, బత్తలపల్లి ప్రాంతాల్లో జీవాగ్రో ప్రాజెక్టుని అమలు చేస్తున్నార న్నారు. మహిళా రైతులను పంటల సాగులో శక్తివంతం చేయడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల గురించి పరిజ్ఞానం అందిం చడం, విలువ ఆధారిత సాంకేతికతను నేర్పించడం, మార్కెటింగ్ పరంగా సాయం అందించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. మొదటి దశలో 1600 మంది రైతులకు శిక్షణ ఇచ్చారని, రెండో దశలో బత్తలపల్లి, ముదిగుబ్బ ప్రాంతాల్లో 600 మంది రైతులకు డెమో, ఫీల్డ్ కార్యకలాపాలు నిర్వహి స్తారన్నారు. సమావేశంలో ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఎపిఎం సుదర్శన్‌రాజు, హరి ప్రసాద్, శోభా, సీసీలు, బత్తలపల్లి ఎఫ్‌పిఒ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్, రామంజులు, రాధ, హరిబాబు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌కు ఫర్నిచర్ వితరణ

ఓబుళదేవరచెరువు : స్థానిక ప్రెస్‌క్లబ్‌కు పాత్రికేయుడు షేక్ మహబూబ్ బాషా(అక్షర విజయం) మంగళవారం ఫర్నిచర్ అందజేశారు. ఆయనను ప్రెస్‌క్లబ్, ఎపియుడబ్ల్యుజె కార్యవర్గ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గోపినాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంచెపు శ్రీనివాసులు, ఎపియు డబ్ల్యుజె మండల అధ్యక్షులు షేక్ షాజహాన్‌బాషా, పాత్రికేయులు మోమిన్ ఫయాజ్, భుజంగరావు, చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మన్న, రంగప్ప, మల్లికార్జునరెడ్డి, ఆంజనేయులు, ఇమ్రాన్, ఆనంద్, మురళి, ప్రసాద్, ఫిరోజ్, బిఆర్‌కె మహబూబ్‌బాషా, పచ్చర్ల ఆంజనేయనాయుడు, శంకర, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుని కుటుంబానికి పరామర్శ

పెనుకొండ : ఇటీవల రైలు ప్రమాదంలో మృతిచెందిన మున్సిపల్ కార్మికుని కుటుంబాన్ని మంగళవారం సిఐటియు, రైతుసంఘం, ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, సిఐటియు మండల కన్వీనర్ బాబావలి మాట్లాడుతూ రైలు ప్రమాదంలో మరణించిన నరసింహులు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొందని, కావున నరసింహులు భార్యకు ఉద్యోగం ఇవ్వా లని, ముగ్గురు పిల్లల చదువులకు సాయమందించాలని కోరారు. వారితో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, కార్పెంటర్స్ యూనియన్ నరసింహులు ఉన్నారు.

17న చలో విజయవాడ

సోమందేపల్లి : వేతనాల పెంపు కోసం ఈ నెల 17వ తేదీ చేపట్టనున్న 'చలో విజయవాడ' కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్మికులు పెద్దఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. ఈ విషయంపై మంగళవారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో పని చేసే కార్మికులతో సమావేశం నిర్వహించారున. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి, కార్మికుల యూనియన్ నాయకులు శ్యామ్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-సోమందేపల్లి

స్థానిక పాతఊరులో నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు ఈడిగ సురేష్, సుధామణి దంపతుల కుమార్తె పూజశ్రీ మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. ఈడిగ సురేష్, సుధామణి దంపతులకు కుమారుడు సాయి, కుమార్తె పూజిత సంతానం. పూజిత మండలంలోని పాపిరెడ్డిపల్లి సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ లో, సాయి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. ఆరోగ్యం సరిగా లేదని తెలియజేయడంతో శుక్రవారం పాఠశాల సిబ్బంది వారి తండ్రిని పిలిపించి పూజితను ఇంటికి పంపిం చారు. తల్లి సుధామణి యథావిధిగా గార్మెంట్స్ పరిశ్రమకు వెళ్లింది. తండ్రి సురేష్ మధ్యాహ్నం భోజనం అనంతరం మగ్గం పనికి వెళ్లాడు. సాయి పాఠశాలకు వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమ యంలో పూజిత ఉరి వేసుకుంది. సాయంత్రం పాఠశాల నుంచి వచ్చిన సాయి ఇంట్లోకి వెళ్లి చూడగా చెల్లి పూజిత ఉరికి వేలాడుతూ కనిపించింది. దీంతో సాయి వెంటనే తండ్రితోపాటు ఇతరులకు సమాచారం తెలిపాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మురళి సిబ్బందితో వెళ్లి మృత దేహాన్ని దింపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అభం శుభం తెలియని బాలిక ఆత్మహత్యకు పాల్పడడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు.

ధర్మవరంలో వివాహిత..

ధర్మవరం రూరల్ : పట్టణంలోని నేసే పేటలో ఉన్న లక్ష్మీపతి భార్య నీరుగంటి అఖిల(21) మంగళవారం మధ్యా హ్నం ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వన్ టౌన్ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. నీరుగంటి అఖిల, లక్ష్మీపతి దంపతులకు రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి సంతానం లేదు. అఖిల పట్టణంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తుంది. భార్యాభర్తలు, కుటుంబ సభ్యుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. మనస్పర్థలు, భర్త కుటుంబ సభ్యుల నుంచి గొడవలు నేపథ్యంలో అఖిల జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. తమ కుమార్తె చావుకు అల్లుడు లక్ష్మీపతి, వారి కుటుంబ సభ్యులే కారణమని మృతురాలి తల్లి కళావతి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అఖిల భర్త లక్ష్మీపతిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వారు తెలిపారు. వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు

చిలమత్తూరు : ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. కొడికొండ చెక్‌పోస్టు సమీపంలోని మొరంపల్లి క్రాస్‌లో మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మునీంద్ర అదుపు తప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి హుటాహుటిన అతడిని 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు.

అంగన్వాడీలను ఆదుకుంటాం

హిందూపురం : అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను అన్ని విధాలా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ తో పాటు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, అంగన్వాడీల ప్రధాన కార్యదర్శి వెంకట లక్ష్మి మాట్లాడారు. అంగన్వాడీలను అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచన ఉందని చెప్పారు. భవిష్యత్తులో అంగన్వాడీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందరికీ న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు అంజలి, నాగేంద్రమ్మ, నాగమణి, సతీష్ కుమార్, రహమత్ బీ, షేక్ రేష్మా భాను, నాయకురాలు అరుణ జ్యోతి, టీడీపీ నాయకులు బాబా ఫకృద్దీన్, రవితేజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనాలు పూర్తి చేసి,
పోస్టులు భర్తీ చేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

అర్ధాంతరంగా ఆగిన అంగన్వాడీ భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయడంతో పాటు ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి మంగళవారం అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో కోరారు. నియోజకవర్గంలో సుమారు 451 అంగన్వాడీ సెంటర్లు ఉండగా 250 భవనాలు ప్రయివేటు అద్దె భవనాల్లో ఉన్నాయని గుర్తు చేశారు. వీటికి నిధులు కేటాయించి నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలన్నారు. వైసిపి హయాంలో మంజూరైన వాటిలో 30 భవనాలకు నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయాయని, వాటికి నిధులు మంజూరు చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. 116 అంగన్వాడీ సూపర్వైజర్ పోస్టులు ఉండగా 55 మంది మాత్రమే ఉన్నారని, ఖాళీ పోస్టు భర్తీ చేయాలని విన్నవించారు. అన్ని అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన, తగినంత సిబ్బందిని నియమించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఆయా సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సంబంధిత మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు.

ఇండోర్ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

కొత్తచెరువు : స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో అర్ధాంతరంగా ఆగిన ఇండోర్ స్టేడియం నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరుతూ అమరావతిలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE: DHARMAVARAM
O.S. No:515/2022

Between:
Anke Naresh ...Plaintiff
And
S.Padmaja and others ...Defendants

Notice to Defendant No:1 &2

D1:S.Padmaja W/o Late Sreenivas,
D2:S.Sravani D/o Late Sreenivas,
Both are R/of D.No:108, Kunukuntla Village, Sri Sathya Sai Dist.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 04-04-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
A.Krishna Mohan, K.Bhaskar,
Advocates, Dharmavaram.
Cell:9247324437.

IN THE COURT OF IInd ADDL SENIOR CIVIL JUDGE AND M.A.C.T. AT CHITRADURGA.
M.V.C No:826/2022

Between:
Lakshmi And others. ...Petitioners
And
Mahanthesh and another. ...Respondents

DRAFT NOTICE PAPER PUBLICATION

Address of Respondent No.2

Babujan S/o Gowsumudin, Major.Owner of Motor Cycle bearing Regn. No.AP-02-BL-3020, R/o Gorantlu market street, Gorantlu, Ananthpur District, Andhra Pradesh State.

The above Petitioner in the above said case has filed a claim petition for compensation due to the death of Thippeswamy in a Motor Vehicle Accident within the jurisdiction of this Hon'ble Court in which the Motor Cycle owner you has been involved in the said accident.

Hence the paper publication is issued against you for your appearance on 01/04/2025 at 11.00 a.m., before the 2nd Addl.Senior Civil Judge and M.A.C.T. at Chitradurga, to oppose the claim. Failing which you will be placed exparte and the proceedings will be heard and decided in your absence at Chitradurga before the Court mentioned above.

Given under my hand and seal of the Court this the 6th day on March 2025.

(By order of the Court)

(M.V. Veeranna)
Advocate for Petitioner.

Shirasthedar
Senior Civil Judge
and M.A.C.T. Chitradurga